# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*

మా

పాఠకులందరకూ

దీపావళి

శుభాకాంక్షలు




దీపావళి కార్యక్రమం
నవంబరు 12, 1988
వివరాలు 19 వపేజీలో

రామలక్ష్మి ఆరుద్ర, నండివాడ
పుతలీబాయి - ఓమధ్యాహ్నం
నవంబరు 20, 1988
వివరాలు 17 వపేజీలో

శీతాకాలమ్ సాయంకాలమ్
డిసెంబరు 11, 1988
సాంస్కృతిక కార్యక్రమమ్
వివరాల 18 వపేజీ


TFAS
C/O RAMA K. CHALIKONDA
1650 OHIO AVENUE
NORTH BRUNSWICK, NJ 08902

Non-Profit
Organization
Bulk Rate
U.S. Postage
PAID
Permit# 55
SOMERSET, NJ

ADDRESS CORRECTION REQUESTED

NOVEMBER 1988

# We May Not Be Legendary Yet . . .
# But We Will Be.

## WE ARE THE NEW APPLIANCE STORE IN QUEENS THAT OWES YOU EVERYTHING IT KNOWS.

We know which TV, which VCR, which refrigerator and telephone will make your home or office more enjoyable.
And we can suggest the best to fit your very personal needs—110 or 220.
But most of all, we know the value of prices that are real.

So Step Into

**ATIF**

**ENTERPRISES**

& Choose Your

**WORLD CLASS APPLIANCE BUYING**

ASK FOR BABU NARSIAH

70–20 35th Avenue, Jackson Heights, NY 11372
Mon. to Sun. 10:30 to 7:30 All Major Credit Cards Accepted
IN NY CALL: (718) 565–8574
OUT OF NY CALL TOLL FREE: 1–800–331–7503

Specializing in transfer of residence.

మీ అభిరుచికి సరిపడే ఎలక్ట్రానిక్స్ వస్తువులకై
సరసమైన సంతృప్తికరమైన ధరలకై
శ్రీ నరసయ్య (బాబు) ను సంప్రదించండి.

డాక్టర్ ప్రసాద్ ఆ ఊరి వాళ్ళందరికీ దేవుడు.

"డాక్టరు బాబు హస్తవాసి మంచిది. ఆయన చెయ్యి పట్టుకుంటే చాలు; రోగం నయమయిపోతుంది."

"డాక్టరు బాబు చాలా మంచోరు. మాలాంటి బీదోళ్ళంటే ఆయనకు ప్రాణం. ఫీజు దగ్గర బీదా, బిక్కీని కనికరిస్తాడాయన."

"డాక్టరు బాబు రాసే టానిక్కులో వున్న టెక్నిక్కే

# టానిక్

మిటోగాని, అది అన్ని రోగాలను ఇట్టే మాయం చేస్తుంది."

ఇవి డాక్టరు ప్రసాద్‌ను గురించి ఆ ఊరి వాళ్ళు నుంచి వినిపించే ప్రశంసలు.

** ** **

మధ్యాహ్నం రెండు గంటలయినా డాక్టరు ప్రసాద్ ఓ.పి. ఇంకా పూర్తవలేదు. వెంకటేశ్వరస్వామి ధర్మ దర్శనానికి వచ్చే జనంలా తండోపతండాలు క్యూ ఇంకా తరగలేదు. డాక్టరు ప్రసాద్ ఒక్కొక్క పేషెంట్‌నూ పరీక్ష చేస్తూ, మాటలతో రోగిని సంతృప్తిపరుస్తూ సగం రోగాన్ని మాటలతో నయం చేస్తున్నాడు. అది ఆయనలో టెక్నిక్.

"బాబూ! రామయ్యా! మాదు కరెక్టుగా సమయానికి వచ్చావయ్యా, లేకపోతే కండిషన్ సీరియస్సే. ఫరవాలేదు. నేమున్నాగా, ధైర్యంగా వుండు. పది రోజుల్లో నీ రోగం నయమవుతుంది. ఇదిగో మందులు రాశాను. ఈ గొట్టాలు రోజుకు మూడు, ఈ బిళ్ళలు రోజుకు రెండు వాడు. ఈ టానిక్ రోజూ మూడు పూటలూ మూడు చెంచాలు తాగు."

"చూడండి కనకమ్మగారూ! మీ పిల్లాడికి ఏరేవనాలా? ఈ గొట్టాలు, బిళ్ళలు వాడండి. దీంతో ఈ టానిక్ కూడా రోజూ మూడు చెంచాలు పట్టించండి"


"కృష్ణయ్యా! నీ జబ్బుకు మంచి మందులు రాస్తున్నానయ్యా. ఈ టాబ్లెట్స్ రోజుకు మూడు వాడు. ఈ టానిక్ రోజూ మూడు చెంచాలు తాగు. ఇది చాలా పవర్‌ఫుల్ టానిక్, ఎక్కువ తాగకు సుమా!"

** ** **


డాక్టర్ ప్రసాద్ సాయంత్రం రిలాక్సింగ్‌గా కూర్చుని సిగరెట్ వెలిగించాడు. అప్పుడే వచ్చాడు ఆ ఊరి మెడికల్ షాప్ ఓనరు మంగపతి. ప్రసాద్ కుర్చీ చూపించాడు. మంగపతి కూర్చుని "డాక్టరుగారూ! మీరు రాసిన టానిక్ అమ్మకం ఇప్పటి వరకు మొత్తం నాలుగు వేల రూపాయలు. దీంట్లో మీకు రావలసిన వాటా ఇరవై ఐదు శాతం - వెయ్యి రూపాయలు ఇవిగో. లెక్క పెట్టుండి" అన్నాడు.

ఇదొక పెద్ద వ్యాపారం. డాక్టర్ ఆ టానిక్‌ను ప్రతి పేషంటుకూ అవసరమున్నా లేకపోయినా రాస్తాడు. ఆ టానిక్‌లో వుండేది కేవలం పంచదార పాకం, రంగు, ఎస్సెన్స్. అది రాసే డాక్టరుకు అమ్మిన అమ్మకంలో ఇరవై ఐదు శాతం. మందులషాపు ఓనర్‌కు ఇరవై ఐదు శాతం, తయారు చేసిన కంపెనీకి ఏభై శాతం ముడుతుంది. ప్రజలకు తన మీదుండే నమ్మకాన్ని హాయిగా సొమ్ము చేసుకుంటున్న డాక్టర్ ప్రసాద్ మాత్రం ఆ ఊరివాళ్ళకు దేవుడే. ఆ టానిక్ ఆ ఊరి జనానికి ఉపకరించకపోయినా డాక్టరుగారు ఆర్థికంగా బలపడడానికి మాత్రం టానిక్‌లా ఉపయోగించింది.

- గుబ్బల సత్యనారాయణమూర్తి






- హాస్యప్రియ మండలి కృతజ్ఞతలు -

# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

సంపుటి : 5 నవంబరు 1988 సంచిక : 11

## THE TELUGU FINE ARTS SOCIETY, INC.

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)

1650 Ohio Avenue, North Brunswick, NJ 08902

తెలుగు కళాసమితి

**Board of Trustees**
**1988 & 1989**

**President**
Mr. Rama K. Chalikonda
(201) 937-6991

**Vice President & Chairperson, Community Affairs**
Mr. Mahesh Saladi
(718) 458-6290

**Secretary**
Dr. V. Rajarao Bandaru
43 Church Lane
East Brunswick, NJ 08816
(201) 821-4268

**Treasurer**
Mr. Krishna Vemuri
(201) 249-8468

**Committee Chairpersons**

**Annual Events**
Ms. Madhavi Vemuri
(201) 251-4983

**Membership Services**
Ms. Prema Reddy
(201) 876-9138

**Special Programs**
Dr. M.D.N. Rao
(201) 627-8245

**Philanthrophic Projects**
Ms. Vijayalakshmi Chimmiri
(718) 445-6098

**Youth Activities**
Ms. Bharathi Kintala
(201) 580-0991

Editor, Telugu Jyothi
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
(201) 463-0876

**We acknowledge with thanks the Editors of Andhra Jyothi Telugu weekly and Wisdom magazines for allowing us to publish material from their magazines.**

"దీపావళి సంరంభం"
— వెల్లటూరి పూర్ణానంద శర్మ
వెల్లటూరు. ఆం.ప్ర.

### ఈ సంచికలో..

మనం ఎంతో ఎరిగిన నరకముక్తి గూర్చిన ఒక అభిప్రాయం, మెలిపెట్టులో చెప్పారు శ్రీ రామనాథంగారు. మనమందరిలోనూ ఈ నరకముళ్ళను చూస్తూనేవున్నాము. మరో ప్రకారం, సహజీవనం, సంఘీభావం ముఖ్యమని సూచిస్తున్నాయి మిగిలిన కథలన్నీ. ఆటలు, పాటలతోనూ, తమకు సంక్రమించిన అవమానాలను, సంఘం జరుపుతున్న దురాచారాలను సహించరాని విధంగా చెప్తున్నది "స్త్రీజనోద్ధరణ".

శ్రీమతి కె. రామలక్ష్మిగారి ధ్యేయాలు. ఆవిడ స్త్రీ ప్రగతికి, అభ్యున్నతికి చేస్తున్న సేవలు మనందరికీ విదితమే. ఆవిడను శ్రీమతి వంటికాడ ప్రతిభావంతురాలు గారితో మనం సన్మానిస్తున్నాం. అక్టోబరు 20వ తేదీన. మన దేశంలో ఎన్నో సంవత్సరముల నుండి మన ముందర ఒక కట్టుడికి సంబంధించిన దృశ్యం. తరతరాలుగా ఈ సంఘపు పరిస్థితులు, సంసార బాధ్యతల పునర్వ్యవస్థీకరణ చేస్తే మొదటికే మోసం కావచ్చు. చెప్పేది మాదిరి ఎన్నో మార్పులు రావాలి. అమెరికాలో కొత్త సంసారాలలో సంఘర్షిస్తున్న ఒడిదుడుకులను చూస్తూనేవున్నారు. రెండు రకాల సంస్కృతులను అనుభవిస్తున్న మనం, భవిష్యత్తుకు ఒక నిర్దుష్టమైన రూపమును చిత్రించడంలోనూ, ఎంతో సహాయపడగలం. ఆడ, మగా అందరూ ఈ సమావేశాలలో పాల్గొని, క్షుణ్ణంగా చర్చలు జరిపి, ఆ చర్చ యొక్క సైన నిర్ణయాలను తీసుకోగలగాలి. ఇదే మన బాధ్యత.

— కిదాంబి రఘునాథ్
సంపాదకులు.

### విషయ సూచిక:

1. టానిక్.... కథ.... గుబ్బల సత్యనారాయణ మూర్తి ........ 3
2. మామాట ........ 4
3. మెలిపెట్టులు.. స్కెచ్.. వేమూరి వేంకట రామనాథం ........ 5
4. ఇది కథ కాదు.. కథ... కొల్లూరు కోటేశ్వర రావు ........ 6,7
5. 20 QUESTIONS ..... K.V. RAO ........ 9
6. కె. రామలక్ష్మితో ఒక రోజు .... ఇందిర ........ 10,11
7. సర్వేజనాః సుఖినోభవంతు .. కథ.. పోలాప్రగడ జనార్దన రావు ........ 12,13
8. గళ్ళ ముడికట్లు ..10.. బంగారు సరోజినీ దేవి ........ 14
9. చిట్టి చిట్టి గేయాలు... బంగారు సరోజినీ దేవి ........ 14
10. HINDU RELIGION .... VENKAT KANUMALLA ........ 15
11. రచయిత్రుల సమావేశం ... కార్యక్రమ వివరాలు ........ 17
12. శేలకలమ్ - సాయంకాలమ్ .. కార్యక్రమ వివరాలు ........ 18
13. దీపావళి కార్యక్రమ వివరాలు ........ 19
14. వార్తలు ........ 20
15. DEEPAKALI MEANING ........ 20
21. మార్జాలోపాఖ్యానమ్ ... స్కెచ్... వంగూరి చిట్టెన్ రాజు ........ 21
22. స్త్రీజనోద్ధరణ ... కథ ... డాక్టర్ ఆర్వాయస్ ........ 22,23,24,25
23. ట్రిక్.. కథ.. ఎస్.బి. మురళీధర్ ........ 22
24. కడలి, కన్నీరు .. గేయం.. పులిచెర్ల రామమోహనరావు ........ 22
25. YOUR TAXES ... DAMA VENKAIAH ........ 27
26. దేవీ!.. పద్యాలు.. వేమూరి వేంకట రామనాథం ........ 29
27. మందు.. కథ... పాటిబండ్ల రజని ........ 31
28. కాకి ... కథ ... ఇంగువ అన్నపూర్ణ ........ 32
29 ANSWERS TO 20 QUESTIONS ........ 33
30. QUESTION OF THE MONTH ........ 33
31. APPLICATION FORM ........ 34
32. MATRIMONIAL COLUMN ........ 35

*PLEASE SEND GIFT MEMBERSHIPS FOR TELUGU FINE ARTS SOCIETY TO YOUR FRIENDS AND RELATIVES AND LET THEM ENJOY READING TELUGU JYOTHI EVERY MONTH & BENEFITS OF TFAS .......*

30
EDITORIAL COMMITTEE: Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V.R. Chary, Mr. Venakaiah Dama, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K.V. Rao, Dr. M.D.N. Rao, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala.

Ad Donations: Cover Pages: $400, Full Page: $300, ½ Page: $175, ¼ Page: $100 per year. Year Starts in January. We will prorate the rates to December usually.

PLEASE PATRONIZE OUR ADVERTISERS......

**The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or the Telugu Fine Arts Society.**

# మెఱపులు - "నారదుడు"

- ప్రొ. వేమూరి వేంకట రామనాథం .. OXFORD, ENGLAND.

పురాణ పురుషుడు నారదుడు అందరకు తెలిసినవాడే. అగ్గిపెట్టె రేడియో, టెలిగ్రాం మొదలగు ముద్దుపేర్లతో కూడ ఆయనను గుర్తించి జనం వ్యవహరిస్తూ ఉంటారు. ఆయన కలహాభోజనుడని ప్రతీతి; పురాణేతిహాసాలలో నారదుల వారు వేంచేశారంటే సరే, ఏదో యుద్ధం రాబోతున్నదని అందరు ఊహిస్తారు. చంద్రుడికి తెలివైన సలహా ఇచ్చి దక్షప్రజాపతికి పరమశివుడికి వైరం పెంచాడు. (చిత్రమేమంటే ఆ సర్వజ్ఞునికి చంద్రుడేల క్షీణించుటకు ఒప్పుకొంటాడో తెలియలేదు!). సత్యభామకు ప్రియమైన బోధ చేసి కృష్ణతులాభారానికి త్రోవ తీశాడు. త్రిమూర్తులలో ఎవరు గొప్ప అన్న ప్రశ్న వేసి భృగు మహర్షిలో కోపం రగిల్చాడు. శశిరేఖా పరిణయ కథలోనూ, ఇలాగే ఎన్నో గాథలలో నారదుని యుక్తి కౌశలం కనవస్తుంది.


ఇవన్నీ జరిగినవో లేవో ఎవరెరుగుదురు? ఇవి కథలో, వివిధ యుగాలలో దేవతల చరిత్రలో, రాక్షసుల గాథలలో, మానవుల మనుగడలో వాస్తవంగా, నిశ్చయంగా రూపొందినవో, లేవో నా ఊహకందని ప్రశ్న. అసలు నారదుడనే గడ్డాలు లేని మహర్షి, చిరంతరం చిరునవ్వు కురిపిస్తూ, చలాకీగా కన్నులు త్రిప్పుతూ, శ్రావ్యంగా పాడుతూ, ముల్లోకాలు ఏ వీసా సమస్యలు లేకుండ తిరుగుతూ ఉండేవాడో, లేడో, నమ్మినవారు నమ్మండి; నమ్మని వారికి కూడ నారదుని మూర్తిలో ఒక అనంత సత్యం ఉన్నదని నా స్ఫురణ. నారదుడు ప్రకృతి పరిణామంలోని కొన్ని నిత్య సత్యాలను నిరూపించే ఊహాప్రతిమాలంకారమని నా ఉద్దేశ్యం.

నారదుడు సమస్తలోకాలు విధి విరామం లేకుండా పయనించే ఒక మహత్తర శక్తి. దీనికి దక్షప్రజాపతి శాపకారణంగా స్థూలదృష్టికి తోస్తుంది. ఏయే కార్యాలలో నారదుడు జోక్యం కలుగజేసుకొన్నాడో విష్ణుమాయ ద్వారా ఆయనకు అనుక్షణము విశదమవుతుంది. అనగా, తన పాత్రాభినయానికి విశ్వసహజమైన ప్రోద్బలము, కారణము ఉన్నదన్నమాట. ఏ వ్యక్తి హృదయంలో కోపం, అహంకారం, ఈర్ష్య, ప్రతీకారేచ్ఛ చెలరేగుతుందో దానికి స్వయంజనిత కారణంగా గాని, దగ్గటి వారి ప్రోత్సాహంగా గాని ఆయన ఆకారం దాల్చియుంటాడన్నమాట. వ్యక్తుల మధ్య రేగే కల్లోలం తుదిని ఏదో మహత్తర సత్యమో, అనర్థదాయకమైన గర్వాహంకారాల సమాప్తియో, పరమవిశిష్టమైన దివ్యత్వం యెడ విశ్వాస భక్తులో, నిరూపించే సంఘటన క్రమాల మూర్తి అన్నమాట నారదుడు.

నారదుడు అన్న వ్యక్తిని మరచిపోదాం. మానవులలోనే గాక- మనలాగే (??) కాళ్ళు, చేతులు, కళ్ళు, కుళ్ళు, కోర్కెలు, దురాశలు, గర్వం, అజ్ఞానం గల దేవతలలోను, ముని శ్రేష్ఠులలోను, పరే రాక్షస గణంలోను - కాల స్థల విచక్షణలు లేకుండా, సత్యం, శివం, సుందరం అయిన జ్ఞానాంశానికి భిన్నంగా మనస్సు, హృదయం విశృంఖలంగా గంతులు వేస్తాయని, ఆ కుప్పిగంతులకు స్వయంపోషకమైన ఉత్సాహమో, మిత్రుల ప్రోత్సాహమో లభ్యమవుతుందని, తమ ప్రవర్తనలలో తామెన్నడు ఊహించని విచిత్ర వైషమ్యాలు, విచిత్ర ప్రవర్తనలు విజృంభించుతాయని, అవి పరిష్కరించటం (ఏ శివుని ప్రత్యక్షంతోనో తప్ప) దుర్లభమని, తుట్టతుదిని సర్వేజనా సుఖినోభవంతుగా గర్వభంగమో, విజ్ఞాన వికాసమో, నాస్తికతా వినాశమో, సఫలమవుతాయని, కొంచెం ఆలోచిస్తే మనకు విదితమవుతుంది, మనశ్శాస్త్ర పండితులం కాకపోయినా. ఈ విషయ పరంపరలో అదృశ్యంగా ప్రభవించే శక్తియే నారదుడు. చెడును కలిగించే దుష్టబుద్ధి కాదు, ప్రవర్తనలోని సహజత్వానికి రూపం ఆయన. అందుకే సరిగ్గా సమయానికి రంగం మీద ప్రవేశిస్తాడు, మధురమైన గానంలో, చిరునవ్వులు గుప్పుతూ, అగ్గికి గాలి నూదుతాడు. పైగా ఆయన మాటకు, పాటకు ఊతనిచ్చే మహతికి తీగెలున్నాయి కాని, మన సినిమా తారలలాగొనైనా ఏదో విధంగా వ్రేళ్ళు కదలించనక్కర లేకుండానే తనంతట తానే మ్రోగుతుంది ఆ వీణ. ఆయన ప్రశక్తికి రూపమో, ఆ శక్తికి సహజసిద్ధమైన నాద సాహచర్యం సంభవిస్తుంది.

ఆంజనేయుడు, మార్కండేయుడు వంటి కొలదిమందిలో నారదుడొకడు చిరంజీవి. విశ్వంలో జీవకోటి మనికి ప్రకృతి పరిణామం సజీవమైనంత కాలం నారదుడన్న అనుభూతి క్రమానికి తావు ఉన్నది. నారద కల్పనలో ఇది ముఖ్య విశేషం.

తెలుగు కళాసమితి (న్యూజెర్సీ) వారి బహుమతి పొందిన కార్టూను




P A U L  R.  R A J A N

ATTORNEY AT LAW

*Real Estate
*Personal Injury
*Corporate Law
*Commercial Law
*Wills & Trusts
*Estate Planning
*Matrimonial
*Immigration
*Tax

2 LINCOLN HIGHWAY
EDISON, NEW JERSEY 08820
Phone: (201) 321-1991

Member of NJ & NY Bar

తెలుగు కళాసమితి (న్యూజెర్సీ)వారి 1988 ఉగాది మినీకథల పోటీలో రు. 150లు గెలుపొందిన కథ



# ఇది కథ కాదు

## కొల్లూరు కోటేశ్వర రావు

శంకరం కోవెల దగ్గరకు వచ్చేసరికి ఆరు గంటలవుతోంది. వేసవి కాలం కావడాన ఎండ బాగానే వుంది. అక్కడున్న ఓ కొట్లో అరటి పళ్లు తీసుకుని జోళ్లు విప్పబోయేడు. ఇంతలో ఓ కుర్రాడు వచ్చి-

"సార్! జోళ్లిక్కడుంచండి సార్... ఓ అయిదు పైసలు ధర్మం చెయ్యండి చాలు" అన్నాడు.

శంకరం ఆ కుర్రాడి వేపు చూశాడు. వాడికో పదమూడేళ్లుంటాయి. నల్లగా వున్నాడు. చిరిగిన చొక్కా, ఎర్రని నిక్కరు వేసుకున్నాడు. తలకు నూనె రాసి ఎంత కాలమైందో తెలీదుకానీ ఎర్రటి రంగులో వుండి, అగ్గిపుల్ల వేస్తే భగ్గుమని అంటుకునేలా వుంది. శంకరం కానీ వాడికి జోళ్లివ్వకపోతే కాళ్లమీద పడి లాక్కునేంత ఆతృతగా వున్నాడు.

శంకరానికి ముష్టి అడుక్కునే వాళ్లంటే మహా చిరాకు. కానీ వీడు ముష్టి అడుక్కోకుండా తన శ్రమకి విలువ అడుగుతున్నందుకు ముచ్చటేసింది. సాధారణంగా అతని వ్యాపార దృక్పథంలో ఈ ఖర్చుకి అవకాశం లేదు. ఎందుకంటే ఏ కొట్టు దగ్గరైతే అరటిపళ్లు కొన్నాడో ఆ కొట్టు దగ్గరే తన జోళ్లు దాచుకునే హక్కు అతని కుంది. కానీ ఇంతకు ముందోసారిలాగే జోళ్ళు వుంచితే అవి కాస్తా పోయేయి. కొట్టువాణ్ణడిగితే తన వ్యాపారంలో తనున్నాననీ, జోళ్లు పెట్టడం గమనించలేదనీ, అందువల్ల తన తప్పుకాదనీ అన్నాడు. శంకరానికి ఆ నష్టం భరించక తప్పలేదు.

అందుకనే యీసారి అలాటి పరిస్థితి ఎదురుకాకుండా ఈ అవకాశాన్ని వాడుకున్నాడు. జోళ్లువిప్పి వాడి దగ్గర పెట్టి- "జాగర్తగా చూడుమీ" అని బొజ్జ సవరించుకుంటూ కోవెల మెట్లు ఎక్కేడు. ప్రతి శనివారం ఈ కోవెలకి రావడం అతని అలవాటు.

మైకులోంచి భక్తి గీతాలు వినిపిస్తున్నాయి. చల్లటి గాలి వీస్తోంది. శంకరం రెండు చేతులు జోడించి దణ్ణం పెట్టుకుంటూ తనకి వచ్చిన శ్లోకాలు చదువుకుంటూ క్యూలో నడవడం మొదలెట్టేడు.

శంకరం వయసు ముప్పై అయిదు దాటింది. కిరాణా వ్యాపారంలో లాభాలు బాగానే వస్తున్నాయి. చిన్న చిన్న మోసాలు చేస్తాడుగానీ దేవుడంటే భక్తీ, నరక మంటే భయం వున్నవాడు కాబట్టి ఏ వారానికావారం చేసిన పాపాలన్నిటికీ విరుగుడుగా ఈ గుడికి వస్తాడు. అయితే కోవెలలోకి వచ్చేక అతనెంత ప్రశాంతంగా, ఏ ఆలోచనలు లేకుండా వుండాలనుకుంటాడో, అంతకన్నా రెట్టింపు ఆలోచనలు అతన్ని చుట్టుముడతాయి.

వేటి గురించయితే- అంటే అన్యాయం, పాపం, దురాశ, మోసం లాంటివి- దేవుడి సమక్షంలో ఆలోచించ కూడదనుకుంటాడో అవే ఆలోచనలు వస్తాయతనికి. ఫలితంగా తనని తానే తిట్టుకుని, దేవుడిని క్షమించమని లెంపలేసుకుంటాడు.

ఎలాగయితేనేం కోవెలలో ప్రవేశించి, అంత జనంలో కూడా సాష్టాంగ నమస్కారం చేసి మరీ బయటికి వచ్చేడు. అరటి పండు కాస్తా అక్కడే మండపం మీద కూర్చుని తినేసేడు. ఓ అరగంటసేపు మార్కెట్లో ధరల గురించి ఆలోచించేడు. పాత సరుకు మీద పెరిగిన ధరల కారణంగా రాబోయే లాభాన్ని లెక్క వేసుకుని సంతృప్తిగా లేచాడు.

"తండ్రీ! నేను చల్లగా వున్నానంటే కారణం, నీ చల్లని చూపే. ఇదే నాకు జీవితాంతం ప్రసాదించు" అని భక్తితో నమస్కారం మరోసారి చేసి, హుండీలో రూపాయి బిళ్ల పడేసి బయటికి వచ్చాడు.

అప్పటికి టైము ఏడు కావస్తోంది. బాగానే చీకటి పడింది. తిన్నగా వచ్చి జోళ్లు కొట్టు దగ్గర ఆగేడు. అక్కడ లాంతరు వెలుగులో చూస్తే, కొన్ని జోళ్లు కనిపించేయి కానీ, శంకరం జోళ్లు లేవు. శంకరం గుండె గుభేలు మంది.

"ఏరా! నా జోళ్లేవీ?" కంగారు కనపడనీకుండా అడిగేడు.

"దాల్లో లేవాసార్!" వాడి గొంతులోనూ, మొహం లోనూ ఆశ్చర్యం.

కుర్రాడి పక్కనే ఓ ముసలాడు- గుడ్డివాడిలా వున్నాడు- వాడు కలగజేసుకున్నాడు.

'ఏమైందంటూ'! సంగతి చెప్పేడు శంకరం విసుగూ, ఆతృతగా.

"సరిగ్గ సూసేరా బాబూ!" ముసలాడి గొంతు లోనూ భయం తొంగి చూసింది.

"నాక్కూడా కళ్లు లేవనుకున్నావేంట్రా" విసుగ్గా అన్నాడు శంకరం, కళ్లతోనే చుట్టూ వెతుకుతూ.

"ఏరా యెక్కడెట్టినావ్‌రా యెదవనాయాలా" గుడ్డోడు కుర్రాణ్ణడిగేడు, కర్ర వెతుక్కుంటూ.

"ఇక్కడే యెట్టినాన్రా అయ్యా. ఇంతలో ఏమైపోతా దని..."

"కుక్కట్టుకు పోనేదు కదా?" అనుమానంగా అడిగేడు గుడ్డోడు.

"ఒరే కుక్క వెధవల్లారా! నాటకాలాడొద్దు. మర్యాదగా జోళ్లు బయటికి తియ్యండి. లేకపోతే చర్మం వొలిచేస్తాను" అన్నాడు శంకరం కోపంగా.

అప్పటికే కొంతమంది చుట్టూ మూగేరు. వాడికి జోళ్లు అప్పచెప్పాలనుకున్న వాళ్లు కాస్తా ఇంకో కొట్టుకి వెళ్లిపోయేరు.

ముసిలాడు కర్ర అందుకున్నాడు. కొడుకు చేతిని తడిమి పట్టుకుని "ఏరా నంజికొడకా, జోళ్లెక్కడెట్టిందీ సరిగ్గా సూసుకోవూ?" అని గట్టిగా కర్రతో రెండు దెబ్బలు కొట్టాడు.

"నాకేటి తెలీదరయ్యా! ఆ దేవుడి సాచ్చిగా సెప్తన్నాను. నేన్సూత్తుండగా ఎవురూ వొట్టుకుపోనేదు" అన్నాడు ఏడుస్తూ, దెబ్బలు తడుముకుంటూ.
శంకరంకి వాడి మాటలు నమ్మాలనిపించడం లేదు. ఆ జోళ్లుకొని కేవలం పది అంటే పది రోజులైంది. ఇంకా కొత్తగా వున్నాయి. అవి చూడగానే వీడి కన్నుకుట్టి వుంటుంది. అందుకే దాచేసి వుంటాడని అతని అనుమానం. ఆ అనుమానం రాగానే ఆలోచించకుండా "నువ్వు మర్యాదగా చెప్పవొరేయ్" అని శంకరం కూడా వాణ్ణి కొట్టేడు. ఆ దెబ్బకి వాడు అమ్మో అనరిచి ఏడిచాడు. ఆ అరుపుకి వాడి అమ్మ రాలేదుకాని మరి కొంతమంది చుట్టూ మూగేరు, చోద్యం చూడ్డానికి. కొంతమంది సంగతేమిటో తెల్సుకుని తలా ఓ మాటా అన్నారు వాణ్ణి.

ఆ మాటలకేనా అన్నట్టు వాడు మరీ ఏడుస్తున్నాడు.

"చెప్పరా. ఎక్కడు దాచేవ్?" శంకరం మళ్లీ కోపంగా చెయ్యెత్తాడు.

"పోలీసుల్ని పిలిపించండి సార్!" ఉచిత సలహా పారేశాడెవరో.

"జోడు తీసికొట్టాలిలాటి వెధవల్ని" అని నిప్పు రాజేసేడింకొకడు.

అన్నిటికీ సమాధానంగా వాడు ఏడుస్తున్నాడు తప్ప యింకేం చెప్పలేకపోతున్నాడు. శంకరంకి కోపం ఆగింది కాదు. ఫలితంగా మరి రెండు దెబ్బలు కొట్టడం, ఆ దెబ్బలకి వాడు కింద పడడం, 'సచ్చేన్రా అయ్యా' అంటూ అరవడం, గుడ్డోడు కూడా ఏడుస్తూ "ఆణ్ణి సంపీకండయ్యా" అంటూ అడ్డుకోవడం, శంకరం ఆ గుడ్డోడ్నికూడా "తోడుదొంగ లంజకొడకల్లారా!" అని తిట్టి మరీ తన్ని, కుర్రాణ్ణి మళ్ళీ లేపి కొట్టడం అక్కడున్న చాలా మందికి ఉత్తేజం కలిగించిందనే చెప్పాలి. ఎందుకంటే ఎవరూ శంకరాన్ని వద్దని వారించ లేదు.

గుడ్డోడు, కుర్రాడు కిందకూర్చుని ఏడుస్తున్నారు- తమ జన్మల్ని తిట్టుకుంటూ. కుర్రాడు మోచేతుల్నుండి జారుతున్న రక్తాన్ని ఉమ్ముతో అద్దుకుంటున్నాడు. గుడ్డోడు ఏడుస్తూ మధ్యమధ్య రెండు చేతులెత్తి దణ్ణం పెడుతూ ఏదో అంటున్నాడు కానీ ఏవీ స్పష్టంగా వినబడడం లేదు.

శంకరం మరి కొట్టలేదు. నాలుగు దెబ్బలేసేక అతనిలో కోపం తగ్గి ఆలోచనలు ప్రారంభమయేయి. 'ఒకవేళ వాడు దాచలేదేమో!' అని అనిపించినా ఎటూ తేల్చుకోలేక తనని తాను తిట్టుకుంటూ బయల్దేర బోయేడు. మిగిలిన వాళ్లూ వెళ్లిపోయేరు.

ఇంతలో ఓ విచిత్రం జరిగింది. ఎవరో ఒకతను వచ్చేడు.

"ఇక్కడ జోళ్లు చూసే కుర్రాడేడీ?" అని ఎవరినో అడుగుతున్నాడు. అతను "ఏం? మీ జోళ్లు కూడా పోయాయా?" అని జోక్ వెయ్యడం శంకరానికి విని పించింది.

"అబ్బే. అదేం కాదు. ఇందాక చీకట్లో నావేననుకుని ఇంకెవరి జోళ్లో వేసుకుని వెళ్ళిపోయాను. అయినా నాకెందుకో అనుమానంగానే వుంది..." ఆ తర్వాత మాటలు శంకరం వినకుండానే ఆ వచ్చినతని వేపు నడిచేడు. అతని కాళ్లకున్న జోళ్లు పరిశీలనగా చూసేక, అతని ఆనందానికి అంతులేదు. అవి శంకరం జోళ్లే.

"గొప్పపని చేసారు సార్! అవి నావి... వాటి గురించే యీ గొడవంతానూ..." అన్నాడు.

"మీవా?... సారీసార్!" నొచ్చుకుంటున్నట్టుగా అన్నాడతను.

"ఫర్వాలేదులెండి..." అని జోళ్ళు వేసుకోబోయేడు శంకరం.

అప్పుడు జోళ్లు చూసే కుర్రాడు లేచి నిలబడి శంకరం వేపు వచ్చేడు. శంకరం మనసులో భయం లాటిది కలిగింది. 'కొంపదీసి నన్ను తన్నడుకదా?' అనుకున్నాడు లోలోన. "సార్! ఇంతసేపూ నన్నో దొంగోడి కింద కట్టేరు. నేను ముందునించీ సెప్తానే వున్నాను నేను దొంగని కాదని... మీరు సదూకున్నోళ్లు. ఎవరో సేసిన పొరపాటుకి ఇక్కడ నేను తన్నులు కాసేను. ఇంతమంది నేను తన్నులు తినడం సూసేరు. ఒవురేనా మిమ్మల్ని ఆపేరా?... లేదు. నన్ను కొడుతున్నప్పుడు మీరందరూ దొంగలాగే సూసేరు. కానీ నేనప్పు సెయ్య లేదని తెల్సేక ఎవురూనేరు. రేపుట్నుండీ 'నేనిక్కడ జోళ్లు సూత్తాన్సార్!' అంటే ఎవురేనా వస్తారా సార్! మీరే చెప్పండి...'

ఇదేం అడగలేదు వాడు. వాడి మనసులో ఆనందం తను దొంగకాదని తేలినందుకు. ఆ లేత మనసులో సంతోషం అకారణంగా.

"సార్ నా అయిదు పైసలు..." వినయంగా అడిగేడు వాడు.

శంకరం మనసు చలించిపోయింది. జేబులోంచి అయిదు రూపాయిల నోటుతీసి వాడి చేతిలో పెట్టి వెనక్కి తిరిగి చూడకుండా వెళ్లిపోయేడు. **




INVESTMENT MANAGEMENT

STOCKS, BONDS & OPTIONS

**DISCOUNT BROKER**



*Gives*

**FULL-SERVICE**

1. Investment Information
2. Savings on Commissions
3. Retirement Accounts: IRAs & KEOGHs

**Vaikunta Murty Gulivindala**

**WILLIAM M. CADDEN & CO.**

100 WALL STREET, 21st Floor, New York, New York 10005

**800-221-2889 MURTY 212-747-5018**

MEMBER, NASD / SIPC

---

**WITH BEST COMPLIMENTS FROM**

*DR.PRASAD R.GUDAVALLI*

*AND*

GOOD CARE NURSING

AGENCY

SUITE 1412, 1 Hanson Pl
BROOKLYN, N.Y. 11243

(718) 622-4300

---

LAKSHMI PALACE
**************************************

HOUSE OF QUALITY PRODUCTS
103 ROUTE 46 WEST, FAIRFIELD, NJ 07006
NEAR THE PARKING LOT OF DISCOUNT LIQUOR

★ SAREES
★ GROCERIES
★ COSTUME JEWELREY & SEMI-PRECIOUS STONES
★ 110 / 220 VOLTS SMALL APPLIANCES

VIDEO MOVIE RENTAL IN HINDI, TELUGU, TAMIL, MALAYALAM, KANNADA, PUNJABI, GUJRATI & BENGALI

VIDEO RENTAL OF MOVIES BY MAIL

24 kt GOLD BARS, BANGLES, COINS & CHAINS

STORE HOURS: WEEKDAYS 5 - 8 P.M., SAT. 12 - 6 P.M.
SUN. 12 - 5 P.M

(201) 227-3564

---

CORALS, PEARLS, JADE, CRYSTALS
TURQUOISE AND COSTUME JEWELRY
AT DISCOUNT PRICES

NEETHA CORALS
IMPORTER

CALL : NEETA ACHARYA
TEL 718-779-2947
34-36, 70 TH STREET
JACKSON HEIGHTS, NY 11372
* 4 BLOCKS FROM SAM & RAJ *
* 2 MILES FROM HINDU TEMPLE VIA NORTHERN BLVD *
* OPEN 7 DAYS BY APPOINTMENT
* MAIL ORDERS WELCOMED

YOUTH FORM

## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

K.V.Rao

In this forum, every month 20 questions will be asked and the answers provided elsewhere in this issue. This month the US Presidential election will be taking place. It is appropriate perhaps to review some interesting facts about of the former US Presidents. Please don't get disheartened if you can not answer some of the following correctly.

1. Who is the only President who got all the electoral votes in an election?
2. Many US Presidents have 2 'n's in thier names; e.g., Nixon, Washington etc Who is the only US President who has two 'n's consecutively ?
3. Who was the first US President born in 20th century ?
4. Who was the first woman candidate for US Presidency ?
5. Who are the tallest and shortest US Presidents ?
6. How much money does President Reagan carry in his pocket at any time ?
7. In which year(s) did US have three Presidents ?
8. Who is the only President-nominee,who was also a delegate at the Convention?
9. First President ...(a) to be assasinated? (b) to use telephone? (c) to ride in a motor car for the Inaugaration? (d) to speak on TV? (e)to speak on color T.V.? (f)not to sign declaration of Independence or Constitution ?
10. Which US Presidents had the longest and shortest terms of office ?
11. Name the governors of New York who became Presidents of USA.
12. A) What is the minimum age for getting nominated as President/VicePresident B) Who was the youngest US President ?
13. Why did not Zachary Taylor know that he was nominated for Presidency ?
14. Which President promised not to send troops to Vietnam and which President pardoned the Vietnam draft evaders ?
15. Which President.....(a) is a confirmed hypochondriac? (b) is the fattest? (c) born on July 4th ?
16. Who are the only non-Presidents seen in commonly circulated US currencies?
17. Who created ....(a) NASA, (b) ERA, (c) NATO.
18. Which state of USA has Washington in its seal ?
19. Which President started "refreshment for voters" ?
20. Did ever any Presidential nominee turn down the nomination at Convention ?

Answers on page no.....33


INDIA BAZAAR

FOR FINEST INDIAN GROCERIES & LATEST TELUGU VIDEO MOVIES

VISIT US AT

**INDIA BAZAAR**

42-65 Main St., Flushing, N.Y. 11355
(718) 358-5252
OPEN 7 days 10:00 AM to 7:30 PM

NEW JERSEY
170 South Main St., Metuchen, N.J. 08840
(201) 549-8444
Tue-Fri 2:30 PM-7:30 PM
Sat-Sun 11:00 AM-7:30 PM (Monday closed)

204 Hudson St., Hoboken, N.J. 07030
(201) 653-8116
Mon-Fri 4:00 PM-8:30 PM
Sat-Sun 10:00 AM-7:30 PM

**GANESH GROCERIES**

72-26 37th Ave., Jackson Heights, N.Y. 11372
(718) 458-7100
OPEN 10:00 AM to 7:30 PM, closed Tuesday

42-75 Main Street, Flushing, N.Y. 11355
(718) 961-9311
OPEN 10:00 AM to 7:30 PM, closed Monday

COME TO OUR STORES WHERE QUALITY COUNTS MORE AND COSTS LESS

Mail orders shipped everyday by UPS/cod

GANESH GROCERIES

# శ్రీమతి కె. రామలక్ష్మి గారితో ఒక రోజు — 'ఇందిర' — SUFFERN, NY

ప్రముఖ రచయిత్రి కె. రామలక్ష్మి గారి గౌరవార్థం, ఆమె అభిమానులు కొందరు (HUDSON VALLEY TELUGU COMMUNITY, మన సంఘ సభ్యులు, మరితరులు) అక్టోబరు 8, 1988న శ్రీ. P.S. రావు గారింట్లో ఒక సమావేశం ఏర్పాటు చేశారు. ఆ సమావేశానికి చాలా దూరం నుండి కూడా కొంతమంది అభిమానులు వచ్చారు.

కె. రామలక్ష్మి గారు "స్త్రీల సమస్య"లపై ఉపన్యసించారు. ఋగ్వేదకాలం నుండి నేటి వరకూ సమాజంలో స్త్రీల పరిస్థితి ఏ విధంగా ఎటువంటి మార్పులు చెందుతూ వస్తోందో విశదీకరించారు. పురాణాల్లోని, ఇతిహాసాల్లోని కొన్ని సంఘటనలను, కొన్ని పిట్టకథలను ఉదహరించారు. అందరూ ఈ పురాణాలను, ఇతిహాసాలను చదివేటప్పుడు విమర్శనాత్మక దృష్టితో చదవడం అలవరచుకోవాలన్నారు.

స్త్రీలకు రాజకీయ దృక్పథం (POLITICAL AWARENESS) కూడా వుండటం మంచిదన్నారు. 1987లో రాజస్థాన్‌లో జరిగిన "సతీ సహగమనం" గురించి మాట్లాడుతూ, సరిగ్గా 1887లో "SUTTI ABOLITION ACT" (సతీ సహగమన నిరోధక చట్టం) అమలులోనికి వచ్చిన తరువాత 100 సంవత్సరాలనంతరం మళ్ళీ యీ దారుణం జరగడం చాలా శోచనీయమయిన విషయమన్నారు. ఈ వంద సంవత్సరాలలో మన భారతదేశం సాధించిన ప్రగతి ఈ ఒక్క సంఘటనతో తుడిచిపెట్టుకపోయిందన్నారు.

"వరకట్న" దురాచారం ఉత్తర భారతంలోనే గాక, ఆంధ్రదేశంలో కూడా విశ్వరూపం దాల్చి విలయతాండవం చేస్తోందన్నారు. ఈ దురాచారం ప్రబలడానికి ఆడా, మగా అందరూ సమానంగా కారకులే అన్నారు. ఒక ప్రక్క కొందరు మగవాళ్ళు అత్యాశతో కట్నాల రేట్లు పెంచుతూ చేస్తున్నారనీ, మరో ప్రక్క కొందరు పెళ్ళి కావలసిన అమ్మాయిలు తల్లిదండ్రులను ఏదో స్కూలు యూనిఫామ్ కొనివ్వమని అడిగినంత సులభంగా కట్నం యిచ్చి పెళ్ళి చేయమని, ఇప్పుడు కాకపోతే, యింకెప్పుడు యిస్తారంటూ అడుగుతున్నారని, అది చాలా విచారకరమైన విషయమన్నారు.

కొందరు అమ్మలు, అత్తలు, ముసలమ్మలు ఏడుపు బాగోలాగా ఇంట్లో ఎప్పుడూ అందరినీ సాధిస్తూ

ఈ సమస్యలకు ఆచరణసాధ్యమైన కొన్ని పరిష్కార మార్గాలను కూడా రామలక్ష్మి గారు సూచించారు. పిల్లల పెంపకంలో తల్లుల బాధ్యత చాలా వుందని, తల్లులందరూ తమ ఆత్మగౌరవం పోగొట్టుకోకుండా పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని, అలా చేయడంలో తండ్రుల సహకారం అన్నివేళలా, అన్నింట్లోనూ, అన్ని కుటుంబాలలోనూ అవసరం అన్నారు. Madam Montessori వ్రాసిన "MOTHER" అందరూ చదువదగ్గ పుస్తకం అని చెప్పారు.

అన్ని కుటుంబాల్లోనూ తల్లిదండ్రులిద్దరూ పసివయస్సులోనే ఆడా మగా భేదాలు పిల్లల్లో ఎత్తి చూపకూడదని బాధ్యతలనేవి పిల్లలందరికీ నేర్పించాలని అన్నారు.

రామలక్ష్మి గారి ప్రసంగాన్ని అందరూ హర్షించారు. ఆ తరువాత జరిగిన "ప్రశ్నావళి" కార్యక్రమానంతరం, విందుభోజనంతో, ఆనాటి సమావేశం జయప్రదంగా ముగిసింది. ఉత్తరాల రూపంగా కొందరు తమ అభిప్రాయాలను తెలియజేశారు. (క్రింద చూడండి). ఈ సమావేశం విజయవంతం కావడానికి అన్ని ఏర్పాట్లలోనూ (వంటలతో సహా) సహకరించిన వారందరికీ మా కృతజ్ఞతలు. . . . . .

కొంతమంది అభిప్రాయాలు:

1. మనము అణుశక్తి యుగంలో ప్రవేశించి, అంతరిక్షాల్లోకి ఎగిరినా, ఇంకా మన 'కట్నాలు', సతీ సహగమనం లాంటి మూఢాచారాలు మిగిలి పోయాయనీ, వీటిని అరికట్టడానికి ప్రభుత్వం కాయశక్తులా పనిచేయలేకపోయింద; "అదేమిటరా! అమ్మాయిలాగా ఏడుస్తావు." "మగవాడు తిరక్క, ఆడది తిరిగి చెడిపోయింది" లాంటి విసురులు ఇంకా మన సంఘంలో వింటూ ఉంటామని; భార్య ఒక్కతే వంటపనులు, ఇంటి పనులు చేయాలనే భర్తల సిద్ధాంతాలను మార్చుకోవాలనీ; వీటిపై మన విద్యా విధానాలు TEXT BOOKS కూడా మార్చవలసి వస్తుందని, భారతదేశం మొత్తంలో ఒకే విధమైన మనజాతి చరిత్ర గురించి బోధించాలని శ్రీమతి రామలక్ష్మి గారు వ్యాఖ్యానించి వివరంగా చెప్పారు. రామలక్ష్మి గారి, ఆంధ్ర పత్రికలోని "ప్రశ్నలు-సమాధానాలు" మొదటి నుండి పైన ఉదహరింపబడిన వాటిని బలపరుస్తూనే ఉన్నాయి. వారి ప్రయత్నాలు జయప్రదం కావాలని ఆశిస్తున్నాను

—— పమిడిముక్కల కృష్ణ
మావా, న్యూజెర్సీ.

2. చాలామంది మగవాళ్ళు మనవేపు పల్లెటూళ్ళల్లో, ఎక్కడా ఆడవాళ్ళే కదా అని ఈసడిస్తూ, తీసిపారేస్తూ ఉంటారు. ఆడవాళ్ళు కూడా పెద్ద చదువులు చదువుకుంటే ఎందులోనూ మగవాళ్ళకి తీసిపోరు. ఆ అవకాశాలు ఆడా మగా అందరికీ సమానంగా వుండాలనీ, ఏ భేదాలు లేకుండా అందరూ అన్ని రంగాల్లోనూ పైకి రావాలని రామలక్ష్మిగారు చెప్పింది చాలా బాగుంది. మునుపటి ఆచారాలు, పద్ధతులు ఇప్పటి పరిస్థితులకు తగ్గట్టుగా మలుచుకోవడంలో తప్పులేదు.

—— పద్దమాని శ్యామల
మావా, న్యూజెర్సీ.

3. కె. రామలక్ష్మి గారితో GET TOGETHER నాకు చాలా నచ్చింది. ముఖ్యంగా ఆవిడ కుటుంబ సభ్యులందరి మధ్యా communications పెరగాలన్నది, మగవాళ్ళు అన్ని పనుల్లోనూ ఆడవాళ్ళకు చేదోడు వాదోడుగా ఉండాలి అంటూ ఆవిడ యిచ్చిన సలహాలు నాకు చాలా నచ్చాయి. ఇలాంటి GET TOGETHERS ప్రతివారం ఉంటే మనకు చాలా ఉపయోగకరంగా వుంటుందని నా అభిప్రాయం. వినగా వినగా 10% మగవాళ్ళు అయినా మారకపోతారా అని ఆశ.

..... భోంగీరు లక్ష్మి
WEST NYACK, NY.

4. I did not know much about Smt. Ramalakshmi or her efforts in fighting for the women's rights and against the attitudes of men towards women before I met her first time a couple of weeks ago. I admire her guts and appreciate her efforts in a traditionally male-dominated society. It looked to me as if she has an open mind and understood the problems associated with the changes she wants to bring. I wish her good luck.

– Pamidimukkala Anjula
Mahwah, New Jersey.

---


తూలుతూ వచ్చిన భర్తతో, 'నిన్ననే కాదుటండీ చేతిలో చేయివేసి, యిక చచ్చినా తాగనని ప్రమాణం చేశారు' అన్నది కన్నీటితో సుశీల

'అవునవును. చేశాను. చచ్చినా తాగనన్నాను. ఇంకా చావ లేదుగా!'

5. It was an enlightening get-together with ,. Ramalakshmi. She provided a valuable ısight into the problems and challenges facing men and women of the modern age in India. She suggested ways and means by which we can solve these problems, face the challenges and work towards a society in which men and women understand and respect each other and live together better. We thank her for her invaluable contributions in this area and wish her continued successes. .... A.V. Bhaskara Rao
New Jersey.

6. When I met K. Ramalakshmi garu, I was quite impressed. We got the opportunity to meet the famous writer at a party organized by my mother, Mrs. Indira Kattoju, & Mrs. Indira Kolli int he home of Dr. P.S. Rao. Her speech on differences between the treatment shown to men and women covered every aspect from the job field to family situations. There was not one perosn amongst the audience who became bored or got lost during the lively question & answer period. K. Ramalakshmi garu kept us all entertained with her discussion on the problems faced by modern women everywhere and ways in which to solve them. As a young lady who grew up here, I really enjoyed listening to K. Ramalakshmi garu and I highly applaud her! I hope I get another chance to meet the great K. Ramalkshmi garu. ... Lalitha Kattoju
Mahwah, New Jersey.

7. The get-together and the tow-hour speech by Mrs. Ramalakshmi was very enlightening and interesting. She expressed her indignation on the role of man towards woman. She is a strong advocate of social reforms, uplifting and giving equal opportunities to all irrespective of sex. She is particularly concerned about wife-husband relationship, and the dominance of man over the woman. She correctly recognised that lack of proper communication as the root cause of many family problems. She feels that the Government is not doing enough. This is the point where I disagree with Mrs. Ramalakshmi. Social changes and social enlightenment should come within the society. ... Murali R. Kolli
Suffern, New York.




# MADRAS SARI CENTER INC.

35-62 73rd Street, Jackson Hts., NY 11372
TELEPHONE: (718) 565-1202
By

**PADMINI KRISHNAMURTHY**

*Stockist in:*

- Kanchipuram & Dharmavaram Sarees
- Beautiful Japanese Polyester Sarees
- Corals, Jade, Pearls, Crystals etc.
- 24K Gold Coins, Bars, Bangles & Chains
- 22K Gold Jewellery—All Kinds

(Next to Udupi Restaurant)


తెలుగు కళాసమితి (న్యూజెర్సీ)వారి 1986 మినీ కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎన్నికైన కథ

# సర్వేజనాః సుఖినో భవన్తు!

పోలాప్రగడ జనార్దన రావు

"నా నోట్స్ యిస్తా కాని నా చీరకి కొంచెం ఫాల్ కుట్టిపెట్టాలి" పెద్ద కూతురి మాటలు లీలగా చెవిలో పడ్డాయి గోపాలం గార్కి. "గురూ! నీ స్కూటర్ యివ్వు. నేను సరాసరి గ్రౌండ్‌కి వచ్చేస్తా. ఈ వేళ నీకు బెలింగ్ ఖాయంగా యిస్తా" కెప్టెన్ హోదాలో స్కూటర్‌కి బెలింగ్‌కి ముడిపెట్టిన గోపాలం గారి పుత్ర రత్నం మాటలు స్కూటర్ చప్పుడులో కలిసిపోయాయి. "ఇదిగో ఈ గుప్పెడు మరమరాలు తీసుకొని నీ బబుల్ గమ్ యివ్వు" యు కె.జి. చదువుతున్న ఆఖరి కొడుకు బాబ్జీ వ్యాపార శైలి ఆశ్చర్య పరిచింది గోపాలం గార్ని.

స్వార్థంతో కూడిన పిల్లల మాటలు కంట్లో నలుసులా కన్నీళ్ళు తెప్పించి ఒక్కసారి గతాన్ని తలుచు కునేలా చేశాయి ఆయన్ని.



గోపాలానికి చిన్నప్పుడే తండ్రి పోయాడు. అతన్ని తల్లే పెంచి ప్రయోజకుడ్ని చేసింది. ఆవిడికి ఆ చుట్టు ప్రక్కల గ్రామాల్లో మంచి పేరుంది. శుభం వచ్చినా, అశుభం వచ్చినా ముందుండేది. పచ్చకామెర్ల దగ్గర నుంచి పసిపిల్లకి కడుపునెప్పి వరకు, వంశపారం పర్యంగా తెలిసిన వైద్యం ఉచితంగా చేసేది. ఎవరింట్లోనైనా గేదె ఈనడానికి యిబ్బంది పడుతున్నా, పురిటికి అవస్థ పడుతున్నా తెల్లవార్లూ అక్కడే వుండి సాయం చేసేది. అప్పడాలు పెట్టడం దగ్గరనుంచి ఆవకాయ పెట్టడం వరకు చేతి సాయంగా వుండేది. ఎవరైనా తమ తృప్తికోసం ఏదన్నా యివ్వబోతే వాళ్ళ మనస్సు నొప్పించకుండా సున్నితంగా "నా ఒంట్లో సత్తువవుంది మీకు సాయం చేస్తున్నా. ఈ నాడు నేనూ నా కొడుకు యిల్లా వున్నామంటే ఓ నాడు మా పెద్దలు చేసిన పుణ్యం. మరి నా తర్వాత వాళ్ళు కూడా సుఖంగా వుండాలంటే మరి నేనూ నా పెద్దల్లా నాకు చేతనైన సాయం చేయాలిగా" అంటూ వుండేది.

ప్రతిఫలాపేక్ష లేకుండా ఇతరులకి సాయం చేయడంలో గోపాలం కూడా తల్లి అడుగు జాడల్లో నడిచాడు. స్కూలుకి కొత్తగా ఎవరైనా మాస్టారు వస్తే చాలు, ఆయనకి అద్దె యిల్లు చూపించడం, పాలవాడిక, పనిమనిషిని కుదర్చడం వగైరాలు నెత్తిని వేసుకునేవాడు. చుట్టుపక్కల వాళ్ళకి సొంత సైకిలు మీద ఝూం అంటూ బజారుకి వెళ్ళి సరుకులు తెచ్చేవాడు. కార్తీకమాసంలో గోదావరికి స్నానాలకెళ్ళే వాళ్ళకి సాయంగా తెల్లవారుఝామున చలిలో లాంతరు పట్టుకొని దుప్పటి ముసిగెట్టుకొని వెళ్ళి వాళ్ళ పుణ్యంలోకొంత దుప్పట్లో తనకు తెలియకుండా మూటకట్టుకొని వచ్చేవాడు. తల్లిపోయిన సంఘటన గోపాలానికి గుర్తొచ్చింది. ఎంత జనం-ఇసికేస్తే రాలనంత జనం. పోయిన వాళ్ళు గొప్పవాళ్ళో కాదో చావునుబట్టి తెలుస్తుందేమో... కన్నీళ్ళు రాసాగాయి గోపాలానికి.

"నట్టింట్లో కన్నీళ్ళేమిటి ? ఏదన్నా కాస్త ఉపయోగముంటే పెట్టుకోవాలి కాని" అన్న భార్య మాటతో ఈ లోకంలో కొచ్చి పడ్డారు గోపాలం గారు.

"కన్నీళ్ళని కూడా లాభానికి వాడుకునే నీకు... నువ్వు స్వార్థపరులుగా తీర్చిదిద్దే నీ పిల్లలకీ జోహార్లు"

"మీ అడుగు జాడల్లో నడుచుకుంటే ప్రతి వాళ్ళూ వాళ్ళని వాడుకునే వాళ్ళు... మీ ఉపకార బుద్ధితో మన కాలనీలో నానామాటలు వినవల్సి వస్తోంది. మన ఎదిరింటి సర్దార్జీకి మీరు ఇల్లు కట్టడంలో సాయం చేస్తున్నారు... ఏం లేకపోతే ఎందుకుచేస్తారు, కనీసం నూటికిపఢూపాయలు లాభం వుంటుందంటున్నారు అందరూ. తెలుసా?"

"అతను రెండు రోజులు వూళ్ళో వుంటే- మరో రెండు రోజులు ఎక్కడ వుంటాడో అతనికే తెలియదు. లారీ డ్రైవర్ ఉద్యోగమే అల్లాటిది. పైగా అతను చదువుకున్నవాడుకాదు. ప్లాన్ ఎప్రూవల్, లోన్ తీసుకునే విధానం ఏం తెలుస్తాయి చెప్పు. అయినా ఎవరెల్లా అనుకుంటే నాకేం! నేను ఎంత తింటున్నానో అతను ఎంత యిస్తున్నాడోమాయిద్దరికితెలుసు.పైనున్న భగవంతుడికి తెలుసు."

"నా బాధ అందరూ అన్నందుకు కాదండి, మీరు తిన్నందుకు."

"అన్నం పెట్ట లేకపోయినా... అన్నం పెట్టే యిల్లు చూపించాలన్నారు మన పెద్దలు. మా అమ్మ కూడా అదే నేర్పింది. నా జీవితం యిల్లా పోనియ్"అన్నారు గోపాలంగారు బాధగా.

ఇంతలో ఎదురింటి సర్దార్జీ, అతని భార్యా గృహ ప్రవేశ పిలుపుకి వచ్చారు. "భాయిసాబ్, మీ మదత్ లేకపోతే యిల్లు కట్టడం నా వల్ల అయ్యే పనికాదు. మీరు, భాభీ రేపు మా ఇంటికి భోజనానికి రావాలి" అంటూ గోపాలంగారి చెయ్యిపట్టుకొని అభిమానంతోపిలిచాడు సర్దార్జీ.

"తప్పకుండా వస్తాం భాయిసాబ్. అన్నట్టు మీకు సుగర్‌కి ప్రాబ్లెమ్ అవుతుందేమో! అప్లికేషన్ రాసిస్తా, దానిమీద సంతకం చేసి నాకియ్యి,పర్మిషన్ తెప్పిస్తా" అన్న గోపాలం గారి మంచితనానికి మరోసారి అనందపడి వెళ్ళారు సర్దార్జీ దంపతులు.

"మీకు బొత్తిగా బ్రతుకు తెరువు తెలియదు. పర్మిషన్ తెప్పిస్తే అంతో యింతో పుచ్చుకుంటార్టగా"అన్న భార్య మాటలకి చిరాకు పడి "చూడు లక్ష్మీ! మనం ఉపకారం చేస్తున్నామంటే మనకి ప్రత్యుపకారం జరగాలని కాదు, కనీసం ఎవరివల్లా అపకారం జరగదు అనే మనోధైర్యం ముందుకు నడిపిస్తుంది. ఇంతకంటే యింకేం కావాలి! నేను నమ్మిన సిద్ధాంతాలతో ఈ జీవుడ్ని బ్రతకనీయ్" అంటూ ఆఫీసుకి వెళ్ళిపోయారు గోపాలం గారు.

సాయంత్రం ఆఫీసు నుంచి యింటి కొచ్చేసరికి ఇంట్లో వాళ్ళల్లో ఏదో దైన్యత కనబడింది గోపాలం గార్కి. ఏం జరిగింది అని అడక్కుండానే మంచం మీద వున్న బాబ్జీ చేతికి, నుదుటికి వున్న కట్లు సమాధానం చెప్పాయి. భార్య కళ్ళల్లోకి చూసారు ఎలా జరిగింది అన్నట్లు. "డాడీ సాయంత్రం స్కూల్నించి వస్తోంటే, అసలు లారీ క్రింద పడి చచ్చిపోయే వాడ్నే కాని మన ఎదురింటి సర్దార్జీ అంకుల్ టఫీమని పక్కకి

మిగతా 32వ పేజీలో


I A T A

**With Best Compliments From**

*"For a fare deal ........" dial*

"మీ ప్రయాణ సౌకర్యాలకు, వసతులకు మమ్మల్ని సంప్రదించండి. మీ రక్షణే మా కర్తవ్యం"............

**SKYLINE INTERNATIONAL TRAVEL CORP.,**

307 East 44th, Street Suite 514
New York, N.Y. 10017

*All domestic and International Travel.*
*Prompt and Excellent Service.*
*Competative Air Travel Fares.*

*For more Information please call:-*
*Mr.VIVIAN*
*Chairman*

*Tel : 212-573-9016*
*212-370-9392*
*Telex : (ITT) 4941370*
*(answer back) SKYLINE*

గళ్ళ నుడికట్టు - 10 ..... బంగారు సరోజిని, ROSLYN, NJ.


**ఆధారాలు: అడ్డము**

1. తొమ్మిది గ్రహములు
6. తగవు
7. గడుసువాడు
8. భార్య
9. ప్రథమ తెలుగు సంవత్సరం. కొంచెం భారం తగ్గింది.
11. ప్రార్థించు - ఆవేశము నుంచి
13. తీపి ఫలహారం
14. అట్ల - - .
16. కొలను, కొంచెం వత్తు లేదు
17. తారుమారయిన పుష్పము
18. స్వరము
19. 'సు' లుప్తమైన సురుచి
21. పట - - .
22. వేగము
23. 7 అడ్డములో తెలివైనవాడు.
25. పడిమి
27. సిగ - -
28. ఉద్యోగి

**నిలువు**

1. తర్వాత కలగాపులగం
2. విరాటుని వంట వాడు
3. రాశి
4. యువ్వని, తలక్రిందులయింది
5. ప్రసిద్ధ నవల. (విశ్వనాథ వారిది)
10. ఒక రాక్షసుడు
12. ఆకారం - వికృతి
14. కాపరి
15. ఇంద్రుని వాహనము
20. వికృతమై తలక్రిందులయిన శుభ్రము
23. ఆకాశం
24. సేతువు
26. ఏమగు

గళ్ళ నుడికట్టు - 10



( జవాబులు 32వ పేజీలో )

**చిట్టి చిట్టి గేయాలు:**

1. అరటపండరటపండనమన్న బద్దర
పేరేసి రామన్న పెనుగొండ సీమ.
ముత్యంపు నే గంటి మొలక సీరా గంట.
కాయవస్త్రం గంటి కంకణం గంటి
ఇందో యీడో పండో ఫలమో
ఆకుల్ జోగుల్ చంచట్లాడే
తమల పాకుల మీద పల్లెంద బోసి
ఉంచుదువ్ రావే తామర మొగ్గ
కూడు కూడు వండి కుండన పెట్టి
మూడు మూడు వండి మూటున పెట్టి
మల్లెల మహారాజు తోట గట్టించె
తోటలో వుండేటి ఓ పాపలారా
చంద్రకళ, సూర్యకళ నీ పేరేమి చెప్పు!

2. రుంగు రుంగు బిళ్ళ రూపాయి దండ
దండ కాదు తామర మొగ్గ
మొగ్గ కాదు మొంతక నీరు
నీరు కాదు నిమ్మల బావి
బావి కాదు బచ్చల కూర
కూర కాదు గుమ్మడి పండు
పండు కాదు ఫలాని చెండు.

—సంకలన: బంగారు సరోజినీ దేవి
ROSLYN, NY.

CHAND PALACE

FINE EXOTIC INDIAN CUISINE
Enjoy Authentic Indian Tandoori Entrees Brought Sizzling
To Your Table From Our Charcoal Clay Ovens
• SEAFOOD • VEGETARIAN • MEAT DISHES
Prepared With Mild, Medium Or Hot Spices
Rated "VERY GOOD" By The N.Y. TIMES 1987

539-7433
79 Washington Street, Morristown
(Route 24 West)

Enjoy Our Special Buffet Lunch
Wednesday & Friday

BRING YOUR OWN WINE

$6.00 OFF
ANY DINNER CHECK For 2 Or More People
With Coupon - Limit 1 Per Table
Not To Be Combined With Any Other Offers
Expires 1988

$3.00 OFF
ANY LUNCHEON CHECK ($10.00 And Up)
Excluding Buffet
With Coupon - Limit 1 Per Table
Not To Be Combined With Any Other Offers
Expires 1988

$3.00 OFF
ANY TAKE-OUT ORDER ($10.00 And Up)
With Coupon - Limit 1 Per Table
Not To Be Combined With Any Other Offers
Expires 1988

One of the great Acharyas of Hinduism, Sri Adi Sankara composed these sacred verses "BHAJA GOVINDAM", which if put into practise by any human being, is sure to lead to salvation. "You ignorant soul, worship GOVINDA, worship GOVINDA. When death comes to lay its icy hand on you, your academic excellence cannot save you. Why hankering so much after money and materialistic possessions? Whatever you are destined to get because of your previous pious actions, you will get, irrespective of your working for it. Why craving so much for sexual pleasures and sense gratifications? This body (be it male or female) is a nicely zippered leather bag with flesh, blood, bones, mucus and filth stuffed in it. Why all these attachments to these momentary relationships? Any minute these relationships will fetter away as a drop of water slips away from a lotus leaf.

As long as you earn your dollars, you are loved by your kith and kin. The minute you are down financially, your own wife and son will ill-treat you. As long as you are breathing, people admire you. The minute you are dead, even your won spouse fears to come near your dead body. Money brings only bondage and not real happiness. Even your son will not hesitate to kill you or wish your death if it suits him.

You wasted your time playing around when you were a child. When you were a youth, your only interest is sex and spouse. When you are old, you only have worries - when do you think you will think of God? Who are you? Who is really your spouse? Who is your son? All the bodily relationships only are these. Have you ever thought where you came from and to where you go finally and what happens to these relationships when you depart?

Attend satsangs (congregation of God-minded souls). That leads you to detachment which gives you renunciation. That leads you to serenity and serenity to salvation. You think your desires for money and sex will last long! What happens to your erotic desires in old age? Think deeply - you will know the truth - as no money - no relatives nor friends.

